



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబర్ 5, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## చదువును నిర్లక్ష్యం చేయవద్దు... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం: సీఎం రేవంత్

**గత పదేళ్లలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్న ముఖ్యమంత్రి**

**త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్న సీఎం**

**రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దని హితవు**

విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దని... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదకరమని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు విద్యార్థులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువస్తుందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుకు దూరంగా ఉంటున్న విద్యార్థులను యువజన సంఘాలు పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. స్కూల్స్, కాలేజీల్లో డ్రాపవుట్స్ సంఖ్య తగ్గాలన్నారు. యువత దీనిని

(మిగతా 2వ పేజలో)

## ఆ ఇద్దరి విచారణ డిసెంబరులో!

**గత ప్రభుత్వంలో కీలక ప్రజాప్రతినిధులను విచారించనున్న కాళేశ్వరం కమిషన్**

హైదరాబాద్, నవంబరు 4 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గత ప్రభుత్వంలోని ఇద్దరు ప్రజాప్రతినిధులను విచారణకు పిలవాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ యోచిస్తోంది. అక్టోబరు 31తో కమిషన్ గడువు ముగిసింది. కమిషన్ గడువును రెండు నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వం గడువు పొడిగిస్తే.. కమిషన్ ఈ నెల 12 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ పునః ప్రారంభించనుంది. ఇప్పటికే కమిషన్ నీటిపారుదల శాఖలోని కీలక అధికారుల విచారణను పూర్తిచేసింది. ఈ నెల 12 నుంచి తాజా, మాజీ ఐఏఎసలను విచారణకు పిలవనుంది. సీఎం కేసీఆర్ మాజీ కార్యదర్శి స్మితాసభర్వాల్, మాజీ సీఎసలు సోమేశ్‌కుమార్, ఎస్కే జోషిలతో పాటు ఆర్థిక శాఖ ప్రత్యేక సీఎస్ రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ మాజీ ప్రత్యేక సీఎస్ రజత్‌కుమార్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశాలున్నాయి. ఇప్పటికే విచారణ లో పలు సందర్భాల్లో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్లు బయటికి వచ్చాయి. దీంతో నవంబరులో ఐఏఎసలను, డిసెంబ రులో



గత ప్రభుత్వంలోని ఇద్దరు కీలక ప్రజాప్రతి నిధులను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకా శాలున్నాయని తెలుస్తోంది. విద్యుత్తుపై జస్టిస్ మదన్ లోకూర్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిం చడంతో.. ఆ ప్రభావం పరోక్షంగా కాళేశ్వరం కమిషన్‌పైనా పడింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సాక్షులు, అధికారులను విచారిస్తూ ఆధారాలు రాబట్టే పనిలో ఉంది. ఓ వైపు విచారణ చేస్తూనే.. మరోవైపు నివేదికను రూపొందిస్తోంది. త్వరలోనే కమిషన్ గడువు పొడిగింపు ఉత్తర్వులు జారీ కానున్నాయి.



2లో

### కేసీఆర్, హరీశ్ ఇళ్ల ముందు ధర్నా చేయండి

సర్పంచ్‌ల ఆత్మహత్యలకు వారే కారణం.. హరీశ్ హయాంలోనే పెండింగ్: సీతక్క

సర్పంచ్‌లూ.. విపక్షాల ఉచ్చులో పడొద్దు.. మార్చిలోగా బకాయిలు క్లియర్: పొన్నం



2లో

### బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

ఓట్ల కోసం ఝార్ఖండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు

ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు.. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్



2లో

### హామీల అమలెప్పుడు?

6 గ్యారెంటీలు, డిక్లరేషన్లు ఏమయ్యాయి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు దివాలా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

సమగ్ర సర్వే నివేదిక ఏమైంది? కులగణన పేరిట హడావుడి: సంజయ్

## నీటి సంరక్షణతో కరువుకు చెక్!

**కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్ ప్రత్యేక దృష్టి**

**ఉపాధి నిధులతో 10 రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు చర్యలు**

**అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

అమరావతి, నవంబరు 4 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 54 కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలు వలస పోకుండా నివారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావం ఉన్న ఆయా ప్రాంతాల్లో ఉపాధి నిధులతో నీటి సంరక్షణ పనులు పనులు చేపట్టాలని సూచించారు. ప్రత్యేక బృందాలు పర్యటించి.. కరువును అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలన్నారు. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. నీటి వనరులను సమకూర్చే పనులు చేపట్టకపోవడం, చేసిన పనులే మళ్లీ చేపట్టడంతో

(మిగతా 2వ పేజలో)



## ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!

**రాహుల్.. నిరుద్యోగుల వద్దకు వెళ్లగలరా?**

**కాంగ్రెస్ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా**

**దోచుకుంటున్న సీఎం, మంత్రులు: కేటీఆర్**



హైదరాబాద్, నవంబరు 4 : కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ప్రజల గొంతు కోశారని ధ్వజమెత్తారు. తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని ఓ ప్రకటనలో సూచించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు.. ఇలా సమాజంలో అన్ని వర్గాలను వంచించారని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొట్టి.. వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఏడాదిలో కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంత ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్విటర్‌లో మాత్రం పూర్తిగా రుణమాఫీ చేశామంటూ సిగ్గులేకుండా అబద్ధాలను ప్రచారం చేసుకుంటోందని, కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని దద్దమ్మల్లా తయారయ్యారని దుయ్యబట్టారు. 'మూసీ, హైడ్రా పేరుతో మీ సీఎం పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నారు. తెలంగాణలో చిన్నపిల్లాడు పిలిచినా వస్తానంటూ బీరాలు పలికిన మీరు (రాహుల్)

(మిగతా 2వ పేజలో)

# ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిస్తే రూ.7 కోట్లు ఇస్తాం... దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు



క్రీడా పోటీల్లో పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన రాష్ట్ర నూతన క్రీడా పాలసీపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ఇచ్చే రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా... ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాదు, ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# హామీల అమలెప్పుడు?

## 6 గ్యారెంటీలు, డిక్లరేషన్లు ఏమయ్యాయి

## రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు దివాలా

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

## సమగ్ర సర్వే నివేదిక ఏమైంది?

## కులగణన పేరిట హడావుడి: సంజయ్



హైదరాబాద్, నవంబరు 4 : "అసెంబ్లీ ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన డిక్లరేషన్లు.. ఆరు గ్యారెంటీలు.. 400 హామీలు ఏమయ్యాయి..? ఎన్నికల ముందు మీరు స్వయంగా ప్రకటించిన రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు తులం బంగారం, 17 పంటలకు బోనస్ ఎప్పుడు ఇస్తారు..? దళితబంధు ఉందా..? లేదా..? బీసీలు, గిరిజనులకు మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి..? వాటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు..? స్పష్టమైన ప్రకటన చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు.. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ఆర్థికంగా దివాళా తీశాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేస్తామని కర్ణాటక సీఎం ప్రకటించారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్‌తో పోలిస్తే తెలంగాణ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఏడాది తిరక్కుండానే కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.లక్ష కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ఇంకా ఎక్కడి నుంచి అప్పులు తీసుకోవాలన్న విషయమై ఏకంగా టాస్క్‌ఫోర్స్ విభాగాన్నే ఏర్పాటు చేసిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ హామీకి సంబంధించి ధైర్యముంటే హైకోర్టు సిటింగ్ జడ్జికి నివేదిక ఇవ్వాలని కిషన్‌రెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. 'రైతు సంఘాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 38.63 లక్షల మంది రైతులకు రూ.33,265 కోట్లు రుణమాఫీ జరగాలి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పెట్టిన నిబంధనల ప్రకారం 22.23 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగింది. రాహుల్‌గాంధీ మాత్రం, తెలంగాణలో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు సిగ్గులేకుండా ప్రచారం చేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కాగా, మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేని కేటీఆర్ కూడా ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యంపై మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

### మాజీ సర్పంచ్‌ల అరెస్టు సరికాదు: సంజయ్

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో చెప్పాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వర్దవెల్లి గ్రామం మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్‌లో ముంపునకు గురైంది. అక్కడ గుట్టపై ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి నిత్య పూజలు, జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు బండి సంజయ్ బోటు సౌకర్యం కల్పించారు. సోమవారం బోటును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబం, మతం, ఆదాయం, ఆస్తుల వివరాలు నమోదు చేశారని.. ఇప్పుడు మళ్లీ కులగణన పేరుతో హడావుడి ఎందుకని అన్నారు. మాజీ సర్పంచ్‌లు రోడ్డెక్కి అడుక్కునే పరిస్థితికి గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులేనని బండి సంజయ్ విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఆ రెండు పార్టీలు హామీలిచ్చి.. గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. సోమవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సంజయ్ మండిపడ్డారు. వడ్లకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, దీనిపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం: సీఎం రేవంత్

బాధ్యతగా తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడవద్దని విద్యార్థులకు, యువతకు ఆయన సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి తప్ప... కొన్ని రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా అవసరమన్నారు. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారని... అయితే దానికి తోడు సామాజిక స్పృహ ఉంటే సేవ చేసి హీరోలుగా మారుతారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# నీటి సంరక్షణతో కరువుకు చెక్!



నిధులు నిర్వీర్యమైపోయాయని అధికారులు చెబుతున్నారు. వర్షాలు పడకపోవడంతో శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోని 54 మండలాలను తీవ్ర దు ర్భిక్ష ప్రాంతాలుగా ప్రభుత్వం పేర్కొంది. కమిషనర్ కృష్ణతేజ ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన పనులపై మార్గదర్శకాలు జారీచేశారు. పంటకుంటలు, అమృత్ సరోవర్ పనులు, కాంటూర్ కందకాలు, నీటి నిల్వ కందకాలు, ఇంకుడు గుంతలు, అంతర్గత కందకాలు, రింగ్ కందకాలు, భూగర్భజల సంరక్షణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామా ల్లో ఒక రోజు ముందు దండోరా వేయించి గ్రామసభలో పనులను ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధి పనుల్లో పాల్గొనేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు నివారణ చర్యలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముక్ కుమార్ నాయకత్వంలో జాయింట్ కమిషనర్ జె.సునీత, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలాజీ, డీఎల్‌డీఓ అనూరాధను సభ్యులుగా నియమించారు.

### నీటి సంరక్షణ పథకాలపై దృష్టి

ప్రత్యేక నీటి సంరక్షణ పనులు చేపట్టి వీలైనంత త్వరగా కరువు నివారణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పంటకుంటలు తవ్వి రైతుల పొలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో భూగర్భజల మట్టం పెరిగేలా చర్యలు తీసుకుంటారు. పశువుల కోసం తాగునీటి చెరువులను నిర్మిస్తారు. ప్రజల కోసం తాగునీటి చెరువును ఉపాధి నిధులతో చేపడతారు. ఊట చెరువులు, బోరుబావుల వద్ద నీటి రీచార్జ్ ఫిట్‌లు, ప్రభుత్వ భవనాల పైకప్పుపై పడిన వర్షపు నీటి సంరక్షణ, కందకాల నిర్మాణం, చెక్‌డ్యాం మరమ్మతులు, చెక్‌డ్యాంల నిర్మాణం, మంచినీటి చెరువుల పునరుద్ధరణ, పశువుల చెరువుల పునరుద్ధరణ, వ్యక్తిగత భూముల్లో 25 రకాల పండ్ల తోటల పెంపకం, మునగ నర్సరీలు, పూలతోటలు, మల్బరీ తోటల పెంపకం, వ్యక్తిగత రైతుల భూముల్లో బహువార్షిక గడ్డి పెంపకం, వ్యక్తిగత సోక్‌పిట్‌ల నిర్మాణం, గ్రా మ పంచాయతీ, ప్రభుత్వ స్థలాల్లో గ్రామవనం, కాలువ గట్లపై, కొండ ప్రాంతాల్లో మొ క్కల పెంపకం, రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని నిర్ణయించారు.

# ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!



ఇన్నాళ్లూ ఎక్కడ దాక్కున్నారు? స్వయంగా అశోక్‌నగర్‌కు వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలకు నాది భరోసా అన్నావ్. ఆ నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు సిగ్గనిపించడం లేదా? ఇప్పుడు ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, హైడ్రా బాధితుల వద్దకు వెళ్లే దమ్ముందా?' అని రాహుల్‌ని నిలదీశారు. సీఎం, మంత్రులు తెలంగాణను అడ్డగోలుగా దోచుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఎవరి ట్యాక్స్ వాళ్లకు కట్టే పరిస్థితి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం బహిరంగంగానే ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఇది చాలదన్నట్లుగా రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని.. ఈ సొమ్ములో ఢిల్లీ వాటా ఎంతో రాహుల్ చెప్పాలని నిలదీశారు.

# నేను ఫెయిలయ్యానని పవన్ అనలేదు

## డిప్యూటీ సీఎం మాటలను వక్రీకరిస్తున్నారు

## సోషల్ మీడియాకు నేనూ బాధితురాలినే

## మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టాలా: అనిత



అమరావతి, నవంబరు 4 : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం మాట్లాడారు? ఏం సందర్భంలో మాట్లాడారో కూడా తెలుసుకోకుండా సంబరపడుతున్నారంటూ హోం మంత్రి అనిత ఎద్దేవా చేశారు. అనిత విఫలమయిందని పవన్ కల్యాణ్ అన్నట్లు చూపించాలని ఆమె ఓపెన్ చాలెంజ్ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమీక్ష అనంతరం సోమవారం రాత్రి మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 'పవన్ కల్యాణ్ బాధతో అన్న మాటలను వక్రీకరిస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని, కట్టు తప్పి ప్రవర్తిస్తున్న వారినీ అదుపులోకి తీసుకోవడంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. అయినా అక్కడక్కడా పోలీసులు ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారు. అది చూసి కడుపు మండి ఎవరైనా మాట్లాడతారు. రాజకీయం ముసుగులో నేరస్థులు చేసిన పనులకు పర్యవసానం నేడు చూస్తున్నాం. నేను చేస్తున్న పనికి ఆయన మద్దతిచ్చినట్లయింది. మరింత తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మరింతగా సమీక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎంగా ఆయన చెప్పిన దానిని పరిగణలోకి తీసుకుంటాను. సోషల్ మీడియాకు నేనూ బాధితురాలినే. పవన్ కల్యాణ్ బయటపడ్డారు. నేను బయటపడలేదు అంతే. రాబందుల్లా మీద పడుతున్నారు. ఆ పెట్టే పోస్టులు నా పోలీస్ ఆఫీసర్లకే పంపించాలి. సిగ్గుతో పంపించలేక దిగమింగుకుంటున్నా' అంటూ గద్గద స్వరంతో అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛా పేరుతో భయంకరమైన దాడి చేస్తున్నారంటూ... 'ఎవడో మా ఇళ్లల్లోని ఆడపిల్లల మీదకు వస్తామని పోస్టులు పెడుతుంటే చేతలు కట్టుకొని కూర్చోవాలా? సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లో రావాలంటే దిగజారాలా? మా ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టాలా' అని మంత్రి అనిత అన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడమే కాదు... ఉన్నతాధికారుల పనితీరుపైనా సమీక్షిస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో గ్యాంగ్ రేప్ బాధాకరమని, గతంలోనే ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేవని అనిత అన్నారు.

### పవన్ వ్యాఖ్యల్లో వివాదం ఏమీ లేదు..

హోంశాఖను తాను తీసుకుంటానని పవన్ ఎక్కడా చెప్పలేదని, ఆయన వ్యాఖ్యల్లో వివాదానికి తావేమీ లేదని మంత్రి నారాయణ చెప్పారు. కొన్ని ఘటనల్లో న్యాయ, చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఇబ్బందులు ఉండొచ్చని, దాని వల్ల కేసులు విచారణ ఆలస్యం కావచ్చన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఎవరి మధ్యా పొరపొచ్చాలు లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అందరినీ ఒకే తాటిపై నడిపిస్తున్నారని అన్నారు.

# బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

## ఓట్ల కోసం ఝార్ఖండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు

## ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు

## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్



గర్వా, నవంబరు 4: ఝార్ఖండ్‌లోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం రాష్ట్రమంతటా బంగ్లాదేశ్ చొరబాటుదారులకు నివాసం కల్పిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారికి పాలక కూటమి జేఎంఎం-కాంగ్రెస-ఆర్‌జేడీ పార్టీలు అండగా ఉన్నాయన్నారు. బుజ్జగింపు రాజకీయాలే వాటి ప్రధాన ఎజెండా మారిందని ధ్వజమెత్తారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన గర్వా, చాయిబాసాల్లో జరిగిన ర్యాలీల్లో ప్రసంగించారు. 'బుజ్జగింపులు పతాకస్థాయికి చేరాయి. ఈ మూడు పార్టీలూ సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తున్నాయి. చొరబాటుదార్ల ఓట్ల కోసం వారికి రాష్ట్రవ్యాప్తంగా నివాసం కల్పిస్తున్నారు. పాఠశాలల్లో సరస్వతీ వందనాన్నే అనుమతించడం లేదంటే ఎంత ప్రమాదకర పరిస్థితో ఊహించండి. పండుగల సందర్భంగా రాళ్ల దాడులు చేస్తున్నారు. ఇది చూపి అమ్మవారి వేడుకలు ఆపేస్తున్నారు. కర్ఫ్యూ విధిస్తున్నారు. చొరబాట్ల వ్యవహారం కోర్టుకెళ్తే.. అధికార యంత్రాంగం అదేమీ లేదని చెబుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలోకి కూడా వారు చొరబడ్డారు. ప్రజల రోటీ, బేటీ, మాటీలను తీసుకెళ్లిపోతున్నారు. ఈ మూడు పార్టీల చెడు విధానాల వల్ల ఆదివాసీ జనాభా తగ్గిపోతుంది. నకిలీ సర్టిఫికెట్లతో చొరబాటుదారులకు అవకాశాలిస్తూ గిరిజనుల గుర్తింపు, గౌరవం, ఉనికినే హేమంత్ సర్కారు ప్రశ్నార్థకం చేసింది. చొరబాటుదార్లు మీ బిడ్డలను తీసుకెళ్లిపోతున్నారు. భూములు కబ్జా చేస్తున్నారు. మీ ఆహారాన్ని తస్కరిస్తున్నారు. జార?ండ్ జనసంఖ్యలో మార్పులకు పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీజేపీకి అధికారమిస్తే.. చొరబాటుదార్లు కబ్జాచేసిన భూమిని తిరిగి తీసుకునేందుకు కఠిన చట్టం తెస్తాం' అని ప్రకటించారు. గిరిజనుల రిజర్వేషన్‌ను కాంగ్రెస్ గుంజుకుంటుందని హెచ్చరించారు. దానిని తన ఓటుబ్యాంకైన ముస్లింలకు ఇస్తుందని చెప్పారు. గిరిజనులను గౌరవించే పార్టీ బీజేపీయేనని.. పలు రాష్ట్రాల్లో సీఎంలు, గవర్నర్లుగా నియమించిందని గుర్తుచేశారు. పార్టీ అధ్యక్ష పదవి గానీ, రాష్ట్రపతి పదవి గానీ కాంగ్రెస్ ఎప్పుడూ గిరిజనులకు ఇవ్వలేదని.. రాష్ట్రపతిగా తొలి గిరిజన మహిళ ఎన్నికనూ వ్యతిరేకించిందని చెప్పారు. ఆదివాసీల ముద్దుబిడ్డయిన మాజీ సీఎం చంపై సోరెన్‌ను అవమానించారని.. తనకు బెయిల్ రాగానే హేమంత్ ఆయన్ను ముఖ్యమంత్రిగా తొలగించి తాను గద్దెనెక్కారని, హేమంత్‌కు తన కుటుంబం కంటే ఎవరూ ఎక్కువ కాదన్నారు.

### 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీ మార్పు

ఉత్తరప్రదేశ్(9), పంజాబ్(4), కేరళ(1) రాష్ట్రాల్లోని 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల పోలింగ్ తేదీ మారింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఆయా స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగాల్సి ఉండగా.. వివిధ పండుగల నేపథ్యంలో 20వ తేదీకి మార్పు చేసినట్లు ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. అఖండ్ పథ్, కల్పతి రస్తోల్, కార్తీక పూర్ణిమ పండుగల నేపథ్యంలో పోలింగ్ తేదీని మార్చాలంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీ సహా పలు పార్టీలు అంతకుముందు ఈసీని కోరాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## సిఐటియు నల్గొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐకెపి విఓఏలకు 18 వేల రూపాయలు వేతనం అమలు చేస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు ఐకెపి వివోఏ ఉద్యోగుల తో కలిసి నిరసన తెలిపి సిసి గీతకు ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐకెపి వివో ఏ లకు 18 వేల రూపాయలు వేతనం అమలు చేసి సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తిస్తామని తామ మేనిఫెస్టోలో పొందుపరచుకొని హామీ ఇచ్చారని ఆ హామీ 10 నెలలు దాటిన అమలు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగులకు రావలసిన స్త్రీనిధి గ్రామ సంఘాల నుండి రావలసిన ఇన్సెంటివ్ ?3000/-వెంటనే ఇవ్వాలని, గ్రామ సంఘాలకు ట్యాబ్లు ఇచ్చి నెట్ సౌకర్యం కల్పించాలని వివోఏ లకు జాబ్ చార్ట్ నిర్ణయించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని రాజకీయ కక్ష సాధింపులు ఆపాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు వివో ఎలా తదితర సమస్యలపై ఈ నెల 11,12వ తేదీలలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 48 గంటల దీక్షలో వివోఏలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లోపు ప్రభుత్వం స్పందించి వివో ఏల సమస్యలు పరిష్కరించాలని




లేనిపక్షంలో పెద్ద ఎత్తున వివో ఏ లను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నల్లగొండ మండల నూతన కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్ష కార్యదర్శులుగా జిల్లపల్లి మంగ కాసర్ల సువర్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లపల్లి మంగ, కాసర్ల సువర్ణ, పబ్బతిరెడ్డి సంధ్య, జిల్లపల్లి సంతోష చనగోని సంధ్య, కృష్ణవేణి, పద్మ, జనగాం కవిత, కే మంగ, కే కళ్యాణి, రాఘవాచారి, అలివేలు, శైలజ, కవిత, వి పద్మ, రాజేశ్వరి, పార్వతమ్మ, బాకీ జానమ్మ, ఉప్పుల శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో సమగ్ర సర్వేను రెండు దశలలో నిర్వహిస్తాం సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , నవంబర్ 4:-( వార్త మిర్రర్ ప్రతినిధి) -మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో సమగ్ర సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వే రెండు దశలలో నిర్వహించనున్నామని స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల6 నుండి ఒక బ్లాక్ లోని ఇళ్లను గుర్తించి ఈ నెల 9 నుండి ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారని తెలిపారు. ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేస్తామన్నారు. నియామకానికి ఆయా కేటగిరీ వాళ్లు నేటి నుండి 18 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్ల కు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున తీసిన డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కొనాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్ బిసి, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి-2 ఓసి మహిళా, గజలపురం బిసి, కన్నేకల్ ఓసి, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల బిసి, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసి, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సి, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సి, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి- 2ఓసి, ఆల్వాల బిసి మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, త్రిపురారం మండలం




సత్యనారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం - 2 బిసి, కంపాసాగర్ ఓసి, వేములపల్లి మండలం రావులపెంట ఓసి, తిమ్మారెడ్డిగూడెం ఎస్సి, దామర చర్ల మండలం కొండ్రపోల్ ఓసి, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన ప్రగతి విద్యార్థి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి దానవేణి రిశ్వంత్, ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హుజురాబాద్ లో నిర్వహించగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాయికల్ మండలం నుండి రాష్ట్రస్థాయికి ఎన్నికైన ఏకైక విద్యార్థిగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దానవేణి రిశ్వంత్ ను, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల పిఈటి మహేష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల"ఆశా" కిరణం ముచ్చర్ల జనార్ధనుడు

కల్వకుర్తి ఊర్కోడ నవంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- పేద ప్రజలు అంటే ప్రాణంగా భావించే వ్యక్తి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపే ఆశా కిరణం బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి భవిష్యత్తు నవ తరానికి స్ఫూర్తిగా యువ తరానికి ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.నాగర్ కర్నూలు జిల్లా ఊర్కోడ మండలం ముచర్లపల్లి గ్రామానికీ చెందిన జనార్ధన్ రెడ్డి పేద ప్రజలకు అండగా యువతరానికి దిక్సూచిగా ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉంటాడని పేద ప్రజలు తమ కీర్తిని కొనియాడుతున్నారు. ప్రజా సేవ చేయడంలో తనకు తానే సాటి సహాయమని అర్జించి వచ్చేవారికి ధైర్యాన్నిస్తూ భరోసాను కల్పిస్తాడని వివిధ గ్రామాలలోని మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం,ఆలయాల నిర్మాణానికి విరాళాలు, క్రీడాకారులకు కిట్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో తమ సేవా కార్యక్రమాలను చూసిన ప్రజలు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. పేద ప్రజల అభివృద్దే నా లక్ష్యం అంటూ బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వ్యక్తం చేశారు. ఎలాంటి పదవి లేకుండా ప్రజాసేవ కార్యక్రమాలలో నిమగ్నమైన వ్యక్తి ఆపద సమయంలో ఓ అన్నగా కుటుంబ పెద్దగా ప్రజల ఆశీర్వాదం పొందుతున్న వ్యక్తి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.



## నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలి..బానోత్ సుజాత నాయక్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. నవంబర్ 2 == అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములు కావాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయం తో చేపడుతున్న రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు.హనుమాన్ నగర్ కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి గంధం శ్రీనివాస్ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ మరియు రామోజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని కలెక్టర్ పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ఎమ్మార్వో ఖయ్యూం, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తహసిల్దార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లిపూర్ పరిధిలోని అల్లిపూర్ పెద్దమ్మ గుడి, అయోధ్య గ్రామాలలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున తహసిల్దార్ ఖయ్యూం, సంఘ అధ్యక్షులు రాజలింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభిస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జితేందర్, రాజిరెడ్డి, బక్కయ్య, వెంకటేశ్వర్ రావు, గ్రామ నాయకులు గంగారెడ్డి, మోరా వెంకటేశ్వర్లు, సాగర్ రావు, ఏఈఓ సుమలత , సీఈఓ ఉపేందర్ రావు, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ వాళ్ల తండ్రి చింతకుంట గంగారం, మైనార్టీ నాయకులు రావుఫ్ భార్య ఫర్ హీన బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించారు.

## పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ నియామకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ (2024-26) రెండు సంవత్సరాలకు గాను సభ్యత్వ నమోదు కోసం 16 మంది సీనియర్ కార్యకర్తలతో నిజామాబాద్ పార్లమెంట్ అడ్ హాక్ కమిటీని ఆదివారం నియమించారు.జగిత్యాల నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ సభ్యులుగా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతుబిడ్డ, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు సోమ నారాయణరెడ్డి తో పాటు జగిత్యాల పట్టణానికి చెందిన కొండ శ్రీధర్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.



## నీళ్ల అశోక్ గౌడ్-స్వప్న దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్-రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

వనస్థలిపురం జర్జస్ట్ కాలనీలో నీళ్ల అశోక్ గౌడ్-స్వప్న దంపతులు నూతన గృహప్రవేశం ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్-స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ నూతన గృహప్రవేశం లో దేవ తామూర్తుల చిత్రపటాలకు పూజలు నిర్వహించారు అశోక్ గౌడ్ స్వప్న లను అబి.నందించారు ఈ కార్యక్రమంలో నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, బంధుమిత్రులు పాల్గొన్నారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయికల్ మండలం భూపతిపూర్ సహకార సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ఒడ్డే లింగాపూర్, ధర్మాజీపేట్, బోర్నపల్లి, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర%శీ% ప్రారంభించడం జరిగింది. వరి ధాన్యము ధర గ్రేడు ఏ రూ 2320/- సాధారణం రూ2300/- ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య, డైరెక్టర్లు పాల్యా రమణ, కొసరి మహేష్, దర్మాజీపేట్ క్లస్టర్ ఏఈవో నరేష్, నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు, మల్లారెడ్డి, రాజు నాయక్, చంద్ర శేఖర్, రాజారెడ్డి, మహేష్, ఉప్పు లక్ష్మణ్, శేఖర్ సంఘ కార్యదర్శి ఎల్లాల చంద్ర శేఖర్ సంఘ సిబ్బంది రాజేష్, రంజిత్, పీపీసీ సెంటర్ల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## నీళ్ల అశోక్ గౌడ్-స్వప్న దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై

### శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేసిన: ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

వనస్థలిపురం జర్జస్ట్ కాలనీలో నీళ్ల అశోక్ గౌడ్-స్వప్న దంపతులు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన పూజా కార్యక్రమంలో పాల్గొని లింగస్వామి మాట్లాడుతూ నూతన గృహంలో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చాలని ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు కాంగ్రెస్ పార్టీ నారాయణపూర్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో నీళ్ల బ్రదర్స్ నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, నీళ్ల అశోక్ గౌడ్ బంధుమిత్రులు పాల్గొన్నారు




## వీధి కుక్కల కాటు నుండి ప్రజలను కాపాడాలని సబ్ కలెక్టర్కు వినతి పత్రం

మిర్యాలగూడ నవంబర్ 4:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ మునిసిపాలిటీ 48వ వార్డుల్లో కుక్కల కాటుకు ప్రజలు గురవుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం సోమవారం సమర్పించామని ఆ వార్డు కౌన్సిలర్ పందిరి అనిత తెలిపారు. చేతిలో కర్ర లేకుండా బయటకు వెళ్లే పరిస్తితి లేదని ఆమె అన్నారు. ఆదివారం ముగ్గురిని కుక్కలు కరిచాయని ఆమె తెలిపారు. ఎన్నో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో, నేరుగా కమిషనర్ ను కలసి కోరగా నేటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె తెలిపారు. భయాందోళనకు గురవుతున్న తమ వార్డు ప్రజలకు భద్రత కల్పించాలని ఆమె కోరారు. ఆమె వెంట టిడిపి నాయకులు అనంతాచారి తదితరులున్నారు.




## ఆత్మవిశ్వాసానికి అంగవైకల్యం అడ్డురాదు.... సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. నవంబర్ 4 మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటిస్తున్న సబితా ఇంద్రారెడ్డి కి అంగవైకల్యంతో ఉండి జొమాటో లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న యువకుడిని చూసి ఆత్మీయతతో పలకరించింది అ యువకుడి కోరిక ఎమ్మెల్యే తో ఫోటో దిగాలని ఆ కోరికను కారు దిగి ఆ యువకుడితో ఫోటో దిగి ఆ యొక్క కోరికను నెరవేర్చి మానవత్వాన్ని చాటిన సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తను ఒక వికలాంగుడు ఒక చేయి, చెవులు కూడా సరిగ్గా వినపడదు తెలుసుకొని ఆత్మవిశ్వాసం ముందు ఎలాంటి అంగవైకల్యమైన సరే అడ్డు రాదని ఆ యువకుడి ద్వారా నిరూపితమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి తెలిపారు.



## రాష్ట్ర పండగగా "సదర్" ప్రభుత్వం జీవో జారీ.

### - హర్షం వ్యక్తం చేసిన..యాదవ సోదరులు.

### - సీఎం చిత్రపటానికి కి క్షీరాభిషేకం.

కల్వకుర్తి నవంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- సదర్ కు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండగ హెూదా కల్పించినందుకు కల్వకుర్తి పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, రేష్మ బేగం,రావడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకులపల్లి లక్ష్మయ్య, యాదవుల హక్కుల పోరాటం మండల అధ్యక్షుడు మర్థాకు సైదులు యాదవ్, పర్వతాలు, రాష్ట్ర యువజన యూత్ నాయకులు సంతు యాదవ్, యువజన యూత్ పట్టణ అధ్యక్షుడు, వెంకటేష్ యాదవ్,రామస్వామి, గంగాధర్ సురేష్, మొత్తం యాదవ్, సురేష్ యాదవ్, వంశీ యాదవ్, రమేష్ యాదవ్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన మెస్ చార్జీలకు అనుగుణంగా మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ ,నవంబర్ 4 :-( వార్త మిర్రర్)

భారత విద్యార్థి ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన మెస్ చార్జీల ప్రకారం ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగింది గత మెస్ చార్జీలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ ఛార్జీలను గతంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1100 రూపాయలు ఇంటర్మీడియట్ పీజీ విద్యార్థులకు 1500 రూపాయలతో భోజనం అందిస్తున్నప్పుడు వారానికి రావాల్సిన మెనూ లో గుడ్లు, స్నాక్స్, అరటి పండ్లు, ప్రతిరోజు రాకుండా పౌష్టికారమైన భోజనం అందించడంలో ఈ మెనూ సరిపోవడం లేదని ఉద్దేశంతో ఇప్పుడు 1వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 1330 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1540 ఇంటర్ పీజీ విద్యార్థులకు 2100 తో మెనూ పెంచడం జరిగింది. పెంచిన మెనూ ప్రకారం ఫర్ క్యాపిటల్ ఆధారంగా మెనూను తయారుచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు అదేవిధంగా హాస్టల్లో ట్యూటర్లను నియమించాలని కోరారు మెనూ పాటించకుండా టూటర్లను నియమించకుండా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారిని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మనీ నాయక్ అనిల్ సాయి సూర్య రవి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




# ఐకేపీ వివోఏ ల సమస్యలు పరిష్కరించండి.

కల్వకుర్తి వెల్దండ నవంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండలంలో మహిళా సమైక్య కార్యాలయం ముందు మండలంలోని వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్న విఓఏ ల ధర్నా కార్యక్రమంలో భాగంగా ఏపియం రాములు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.మా డిమాండ్లను పై అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్ప్ నుండి రూ"5000 గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000 రూపాయలు కలిపి మొత్తం రూ"8000 గౌరవ వేతనం ఇవ్వాలి.కానీ గ్రామసంఘం నుండి ఇవ్వాల్సిన రూ"3000 ఇవ్వడం లేదు. గ్రామ సంఘాల నుంచి ఇవ్వాల్సిన రూ"3,000 గౌరవ వేతనాన్ని వెంటనే ఇవ్వాలిఅదే విధంగా స్త్రీనిధి రికవరీ మొత్తం వివోఏలు చేస్తున్నప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘాలకు లకు వెంటనే చెల్లించాలి గ్రేడింగ్ పేరుతో వివో ఏ లకు వేతనాలు ఇవ్వడం లేదు. దీనివల్ల వివో ఏలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గ్రేడింగ్ పద్ధతిని తీసివేసి ప్రతి నెల 1వ తారీఖున వేతనాలు ఇవ్వాలి ప్రభుత్వ హామీ ప్రకారం 20 వేల వేతనం ఇవ్వాలి. 20 లక్షల సాధారణ బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. గ్రామ సంఘాలలో లాప్టాప్ సౌకర్యం లేక ఉన్న ఫోన్లు సపోర్ట్ చేయక ఆన్లైన్ పనులు చేయలేకపోతున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్,నెట్ సౌకర్యం కల్పించాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి చేసే వివో ఏ రెన్యువల్ పద్ధతిని తీసివేయాలి.మా డిమాండ్స్ లను అమలు చేయని పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్,మణిపాల్, మండల కార్యదర్శి వసంత జహేదా జ్యోతి సత్యవతి సునిత లక్ష్మీ ధన్సింగ్ వివోఏ లందరూ పాల్గొన్నారు.





## సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా క్యామ మల్లేష్ కు ప్రత్యేక ఆహ్వానం అందించిన

### - యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి పట్టణ కేంద్రంలో ఈ నెల 9 తారీకు వినాయక చౌరస్తా వద్ద జరగబోయే సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని,బిఆర్ఎస్ పార్లమెంటరీ ఇన్చార్జి క్యామ మల్లేశం గారిని ఆహ్వానించిన యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు, కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్, శ్రీకృష్ణ యాదవ సంఘం భువనగిరి పట్టణ అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు, యాదాద్రి జిల్లా కురుమ యువ చైతన్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ని సత్కరించిన బీసీ సంఘం

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఆర్డిఓ సామల రమణారెడ్డిని బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. మీరు దేవరకొండకు రావడం చాలా సంతోష దయకమని కొనియాడారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కోనోకార్పస్ మొక్కలు ప్రాణాంతకరమైనది వీటి పైన పక్షి కూడా వాలని పరిస్థితి ఉంది.పర్యావరణంలో జీవించేటటువంటి ప్రతి జీవకోటికి ప్రాణాంతకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అని శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్యాన్సరు,శ్వాసకోశ సంబంధ వ్యాధులు అటువంటి వచ్చే అవకాశం ఉంది.భూగర్భ జలాలు కూడా తగ్గిపోయే పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే మొక్కలను తొలగించి మానవాళి మనుగడ కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య, రెడ్డి కోటేశ్వరరావు,స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు సిరిగదల విఠలాచారి,గౌరోజు బ్రహ్మాచారి, ముసిని సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ :ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు నేడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహములో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇక నుండి ' ప్రజా పాలన ' లో నాణ్యమైన పౌష్టికాహారం అందనుంది అని అన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది అని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని అన్నారు. గత ప్రభుత్వం అరకొరగా పెంచి నిర్లక్ష్యం వహించింది కావున సీఎం రేవంత్ రెడ్డి గారు విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. యూనివర్సిటీల వీసీల నియామకంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా నూతనంగా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి కాంగ్రెస్ కొలువుల జాతరను కొనసాగిస్తుంది. విద్యార్థులకు భరోసానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు. ఈ కార్యక్రమంలో కుంభం మధు, యనమల రమేష్, యేకుల సురేష్, రామావత్ వంశీ, నవిన్, రాజు హాస్టల్ విద్యార్థులు పాల్గోన్నారు.



## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే మాజీ రవీంద్ర కుమార్

నేరడుగొమ్ము నవంబర్ 04 వార్త మిర్రర్

నేరడుగొమ్ము మండలం వైజగ్ కాలని గ్రామ మాజీ సర్పంచ్ దూడ బావోజి తల్లి దూడ అమ్మెరమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం నేరడుగొమ్ము మండలం వైజక్ కాలని గ్రామంలో అమ్మెరమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... అమ్మెరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమ్మెరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట %ూాజూ% చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నాయిని సుదీర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోకసాని తీర్పతయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,పల్స వెంకటయ్య,అరెకంటి రాములు, వాడిత్య బాలు, రమావత్ తులిసిరామ్,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,%ాఖ%.బషీర్,పేర్వాల వెంకటయ్య,ఫుల్ సింగ్,తదితరులు ఉన్నారు.



## పంగ శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి నవంబర్ 04 వార్త మిర్రర్

కొండమల్లెపల్లి మండల పరిధిలోని గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన పంగ రామచంద్రం కుమారుడు పంగ శ్రీనివాస్ గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పంగ శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మిద్దె శ్రీనివాస్,పంగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## కొండమల్లేపల్లి ఏబీవీపీ నూతన నగర కార్యవర్గం ఎన్నిక

కొండ మల్లేపల్లి నవంబర్ 04 వార్త మిర్రర్ :::::

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండ మల్లేపల్లి లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ నల్గొండ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి కుమార్ హాజరయ్యారు. నూతన కార్య వర్గంలో నూతన కార్యదర్శి గా కార్తీక్ ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచం లో అది పెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని విద్యార్థులందరిని జాతీయత బావం దేశభక్తి వెట్కపు నడిపిస్తూ విద్య రంగ దేశం లోనీ సమస్యల పట్ల అను నిత్యం ఉద్యమాలు నిర్వహిస్తూ గత 76 సంవత్సరాలుగా ప్రపంచం లోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్, ఎస్.కె ఆసిఫ్, సాయి, త్రిష , చరణ్, అభి, కార్తీక్, అనిల్, శివ, అరుణ్ కుమార్, కాశి, మధు,అనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువ వ్యాపారవేత్త మల్గే పరమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### బాలాజీ బైక్ జోన్ అధినేత సామ పవన్ రెడ్డి



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ( గణేష్ సాగర్)

హయత్ నగర్ ప్రాంతంలో స్వయంకృషితో చిరు వ్యాపారాలు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మల్గే పరమేష్ జన్మదినం సందర్భంగా బాలాజీ బైక్ జోన్ అధినేత సామ పవన్ రెడ్డి మల్గే పరమేష్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వయంకృషి తో వ్యాపారాలు చేస్తూ రాణించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా కాకుండా, ప్రతి యువత సొంత వ్యాపారాలతో ఎదగాలని అన్నారు మల్గే పరమేష్ తన వ్యాపారాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు హయత్ నగర్ లోని తన కాలనీలో గణేష్ ఉత్సవాలని దుర్గామాత ఉత్సవాలని ఘనంగా నిర్వహించడంలో తన పాత్ర ఉందని తెలిపారు



## డైట్ కాస్మోటిక్స్ చార్జీలు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు

### - తెలంగాణ రాష్ట్ర సీఎంకు ధన్యవాదాలు తెలిపిన హాస్టల్ వార్డెన్ రుణాదేవి

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ప్రభుత్వ మసతి గృహాలలో విద్యార్థులందరికీ ప్రభుత్వం డైట్ కాస్మెటిక్ ఛార్జీలను పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎస్సీ బాలికల వార్డెన్ రుణాదేవి.దేవరకొండలోని ఎస్సీ బాలికల హాస్టల్ లో వార్డెన్ రుణాదేవి సోమవారం నాడు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా డైట్ క్యాస్మెటిక్స్ చార్జీలు పెంచినందుకు గాను విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రుణాదేవి మాట్లాడుతూ పెంచిన చార్జీలతో విద్యార్థులకు లబ్ది చేకూరనుంది అనిచార్జీల పెంపు విషయంలో కమిటీ ప్రతి పాదనను యథాతథంగా అమలు వేయడంపై సంబంధిత అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం వల్ల వారు మరింత ఆనందంగా ఉన్నారని ఆమె అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ఎటువంటి ఆలోచన లేకుండా ఉండాలని డైట్ చార్జీలు పెరగడంతో ఇకపై హాస్టళ్ల విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడే అవసరంలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంతో హాస్టల్లో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీటి అబ్రహం వర్ధంతి వేడుకలు



మందమర్రి నవంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అమరజీవి దివంగత కార్మిక నేత కామ్రేడ్ విటి అబ్రహం 41 వ వర్ధంతి వేడుకలను గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏరియాలోని కేకే5 గని, కేకే ఓ సి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో ఘనంగా నిర్వహించారు. విటీ అబ్రహం చిత్రపటానికి ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు.కేరళ రాష్ట్రంలో పుట్టి జార?ండ్ రాష్ట్రంలో అండర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాజమాన్యం కార్మికులపై అణిచివేత ధోరణి బానిసలుగా చూడటాన్ని నిరసిస్తూ యాజమాన్యంతో పోరాడి విధులకు రాజీనామా చేశారని ఆయన అన్నారు.అనంతరం ఉద్యోగ రీత్యా పట్టణానికి వచ్చి ఏఐటీయూసీ ఆఫీస్ లో టైపిస్టుగా చేరి కార్మికులకు చేరువై కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ అంచలంచెలుగా ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై పేద ప్రజల భూములను లాక్కున్న భూస్వాములకు ఎదురు తిరిగి భూములు ఇప్పిచ్చిన ఘనత అబ్రహం దని ఆయన కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. అబ్రహం లాంటి నాయకులు ఉంటే తమ ఆటలు సాగవని భూస్వాముల గుండాలు నక్సలైట్ల ముసుగులో 1984 నవంబర్ 4న రామన్ కాలనీలోని తన ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో గొడ్డళ్ళు,కత్తులతో దాడి చేసి హతమార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అబ్రహం హత్యను నిరసిస్తూ కార్మిక వర్గం కన్నెర్ర చేసి సింగరేణిలో సమ్మె చేసిందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు మంచి కార్మిక నేతను కోల్పోయామని ఇప్పటికీ కార్మిక వర్గం బాదపడుతు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,సాధించిన హక్కులను కార్మికులు గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు.సింగరేణి సంస్థలో అబ్రహం పేరు చిర స్థాయిగా నిలిచి పోతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి కంది శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం,నాయకులు బాణయ్య ఆర్నకొండ ఆంజనేయులు, రాజేష్ యాదవ్,కోటయ్య, పొన్నం శ్రీనివాస్, టేకుమట్ల తిరుపతి, ఆంటోనీ,దినేష్, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,శర్మ,మర్రి కుమార్,కే ఓదెలు,ప్రేమ్ లాల్, పారిపెల్లి రాజేశం,కాసం సమ్మయ్యలు పాల్గొన్నారు.

# అమర్నాథ్ తస్మాత్ జాగ్రత్త గండి బాబ్జి



విశాఖపట్నం వార్త మిర్రర్ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలను ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడారు .సచివాలయంలో ఐటీ మంత్రి ఛాంబర్ లో నీరు కారుతుందని చెబుతున్న మాజీ మంత్రి ఎందుకు బాగుచేసు కోలేకపోయారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు సచి వాలయంకు వెళ్ళారా అని ప్రశ్నించారు. స్టార్ హొటల్స్ లో సమావేశాలు నిర్వహించి ప్రజా ధనాన్ని వైసీపీ మంత్రులు వృధా చేశారు. ప్రజా ధనాన్ని ఖర్చు చేసి ఋషికొండ లో భవనాలు ఎందుకు కట్టారో ఎవరికి అర్థం కావడం లేదు.చంద్రబాబు ప్రజలు కోసం కట్టిన ప్రజా వేదికను జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చేశారు. జగన్ 11 లక్షల కోట్లు అప్పులు చేశారు.అమర్నాథ్ మంత్రి గా ఉండి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు విజయసాయిరెడ్డి ని వేసుకొని మరల ఉత్తరాంధ్ర లో పెత్తనం చేలాయించాలని చూస్తున్నారు.వైసీపీ ని వదిలి అనేక మంది బయటకు వస్తున్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు.అమర్నాథ్ మంత్రిగా ఉన్న సమయంలో ఎంత దోచుకున్నారో అందరికి తెలుసు. మాజీ మంత్రి అమర్నాథ్ కు బెంగుళూరులో ఉన్న భవనాలు ద్వారా నెలకు కోటి రూపాయిలు అద్దె రూపంలో వస్తుంది అని చెప్పారు.అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు రాష్ట్ర ప్రజలు వైసీపీ ని 11 సీట్లుకె పరిమితం చేసిన నాయకులకు బుద్ధి రావడం లేదు అని ఎద్దేవా చేశారు జగన్ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయం లో అనేక దొంగ జీఓ లు ఇచ్చారు వాటన్నిటినీ సీఎం చంద్రబాబు బయటకు తీస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు.వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ కోసం ఏమి చేశారు. విశాఖ ఉక్కు కోసం ఒక్కసారి అయిన కేంద్రం తో మాట్లాడారా అని ప్రశ్నించారు రైల్వే జోన్ కు భూమి ఇస్తే ఎందుకు కార్యాలయానికి శంకుస్థాపన చేయించలేకపోయారు.విశాఖ ఉక్కు పరిశ్రమ సమస్య పరిష్కరం చేయాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు అని ఉద్ఘాటించారు ఒకటివ తేదీకి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ ని వీడడానికి సిద్ధంగా ఉన్నారు ఆఖరికి ఆ పార్టీ లో జగన్ ఒక్కడే మిగిలిపోతాడు అని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు గొలగాని వీరా రావు, వురుకూటి నారాయణ పాల్గొన్నారు.

# డిండి మత్స్యశాఖ లో పేరుకుపోయిన నాచు

**పట్టించుకోని అసమర్ధత ఉన్నతమత్స్యశాఖ అధికారులు**

**డిండి మత్స్య శాఖలో తాయిలలకే వల వేసే అధికారి**

**డిండి మత్స్యశాఖ పరిధిలో లెక్కతేలని చెరువులు సొసైటీలు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూన్న మత్స్యశాఖ అధికారి**






డిండి నవంబర్ 04 వార్త మిర్రర్ ఒక ప్రభుత్వ ఉద్యోగి మత్స్య శాఖలో ఫిష్ డెవలప్మెంట్ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ ఒకే చోట ఎటువంటి బదిలీలకు తావు లేకుండా రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో అధికారులకు అత్యంత నమ్మకస్తుడిలా కార్యాలయంలో విధులు నిర్వహించకుండా లోలోపల వారి పై అధికారులకు తాయిలాలు అందిస్తూ అధికారులతో ఎప్పటికప్పుడు మంచితనంతో విధులు నిర్వహించని ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వం నుండి నెలవారీగా జీతం తీసుకుంటూ మత్స్య శాఖలో నాచుగా పేరుకుపోయిన డిండి మత్స్యశాఖ అధికారినల్లగొండ జిల్లా డిండి మత్స్య శాఖ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 57 చెరువులు అధికారికంగా లెక్కల లో ఉన్న అనాధికారికంగా ఎన్ని చెరువులు ఉన్నాయో డిండి మత్స్యశాఖ అధికారికే ఎరుక. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దురుసు ప్రవర్తన నాకేమీ తెలియదు అంటూ మాటను దాటవేస్తే నైజం. అదేవిధంగా డిండి మత్స్యశాఖ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 36 సొసైటీలు ఉండగా అధికారికంగా ఆ సొసైటీలకు లైసెన్సులు ఉన్నవెన్నో. అనధికారికంగా లైసెన్సులు లేని సొసైటీలు మరెన్నో. మత్స్య శాఖలో ప్రధానంగా గడచిన పది సంవత్సరాలలో ప్రతి సంవత్సరం డిండి మత్స్య శాఖ పరిధిలో సుమారుగా కోటి యాభై లక్షల నుండి కోటి 60 లక్షల వరకు చేప పిల్లలను చెరువులలో వదిలేయడం జరిగింది. కానీ ప్రభుత్వపరమైన మత్స్య శాఖలో అధికారికంగా వదిలిన చేప పిల్లలకు లెక్కలు ఉన్నాయా లేక డిండి మత్స్య శాఖ పరిధిలో లైసెన్స్ లేని చేపలు పట్టే వారికి ఈ చేపలను ఎరగా వేసి వారందించే తాయిలలాకు దాసోహమై వారు అందించిన తాయిలలానుజిరాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో అధికారులకు అందించడంలో సిద్ధహస్తుడు. అలా అందించడం ద్వారానే డిండి మత్స్య శాఖలో ఎటువంటి బదిలీలు లేకుండా డిండి మత్స్య శాఖలోనే సంవత్సరాల తరబడి ఎటువంటి బదిలీ లేకుండా విధులు నిర్వహించకుండా కార్యాలయంలో దర్శనం ఇవ్వని ప్రభుత్వ అధికారి.తాయిలలు అందించే వారికి తన దర్శన భాగ్యాన్ని కల్పించే మహానుభావుడు డిండి మత్స్యశాఖ అధికారి.డిండి మత్స్య శాఖ పరిధిలో గత పది సంవత్సరాలలో ఈ అధికారి చేపట్టిన చెరువులు అన్ని అభివృద్ధి చెందాయో అభివృద్ధికి నోచుకోకుండా ఎన్ని చెరువులు ఉన్నాయో ఆ అధికారికి ఎరుక. అనధికారికంగా అభివృద్ధికి నోచుకోని చెరువులు ఎన్నో ఆ చెరువులను నమ్ముకుని నిరాశ్రయులైనా చేపలు పట్టే ఎందరో...కొన్ని సంవత్సరాలుగా డిండి మత్యశాఖ పరిధిలో గత ప్రభుత్వాల అండదండతో సంబంధిత రాజకీయ నాయకులతో వారి సహాయ సహకారాలతో డిండి మత్స్య శాఖలో పాతుకుపోయి అందినకాడికి అందుకుంటూ అవసరం ఉన్నవారికి సమయం ఇవ్వకుండా విధులకు హాజరు కాకుండా ఏదో ఒకసారి నామమాత్రంగా మత్స్యశాఖ కార్యాలయానికి చుట్టం చూపుగా వచ్చి వల్లే డిండి మత్స్యశాఖ అధికారి. గడచిన సంవత్సరాలలో డిండి మత్స్యశాఖ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 57 చెరువులు ప్రభుత్వ పరమైన 36 సొసైటీలు చేపలు పట్టే వారికి లైసెన్సులు వేళ్లపై లెక్కపెట్టుకోవడం తప్ప అనధికారికంగా జరిగే తతంగాలకు ప్రభుత్వానికి లెక్క చెప్పకుండా వలవేసి అందుకున్న చేపలు ఎన్నో..ప్రశ్నించేవారు లేరు ప్రశ్నించిన వారికి అవకాశం లేదు ప్రశ్నించిన సొసైటీలకు దూరభారంగా ఆయన విధులు విధానాలు. తాయిలాలు అందిస్తేనే సొసైటీలకు లైసెన్సులు లైసెన్సులు ఉన్నవారికంటే లేనివారికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం వారి నైజం. ఇలాంటి వారిని వారిపై ఉన్న అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారా లేక వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా జంతుతున్నారా అనేది ప్రశ్నార్ధకరం..????

# టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04 డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి సహకారంతో సైన్స్ అండ్ టెక్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్నెస్ జన్రేషన్ త్రూ సైన్స్ మేళా ఎగ్జిబిషన్ ఇంట్రాక్టింగ్ విత్ ఎమినేట్ సైంటిస్ట్ ప్రోగ్రామును జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ హై స్కూల్ చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వత్సల రాణి ప్రిన్సిపల్ సీనియర్ సైంటిస్ట్ ఐఐసిటి హైదరాబాద్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అడియాల సైంటిస్ట్ ఐఐటిసి హైదరాబాద్ నాగేశ్వరరావు డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ యాదాద్రి భువనగిరి ఫౌండర్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ ఇన్చార్జ్ భాషిపాక ఎల్లేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 సైన్స్ ఎక్స్పరిమెంట్లను పాఠశాలల్లో చదువుతున్న పిల్లలపై ఎక్స్పరిమెంట్ డెమోనిస్ట్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎక్స్పరిమెంట్ ప్రయోగ పద్ధతులను పరిశీలించడానికి చిన్నారులు ఆసక్తిగా తిలకించి అవగాహన పొందినారు. ఈ సందర్భంగా డాక్టర్ వత్సల రాణి శాస్త్రవేత్త మాట్లాడుతూ తరగతి గదిలోనే రీసర్చ్ వైపు విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని తదితర అంశాలపై భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఆలోచన పరిశీలన ప్రయోగ ఫలితాలను సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి సైంటిఫిక్ వేలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ కుమార్ అధ్యక్షత వహించగా వివిధ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అందుగులపేట లో చట్టాలపై అవగాహన

మందమర్రి నవంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీ పరిధిలో చట్టాలపై వివిధ సామాజిక రుగ్మతలపై కళాబృందాలచే ప్రదర్శనల ద్వారా గ్రామీణులకు అవగాహన నిర్వహించారు.సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ద్వారా గాన, నృత్య ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్య పరుస్తూ షీ టీమ్, డయల్ 100, అభయ యాప్,ఇతర రుగ్మతల పట్ల ఆట, పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్సై శ్రీనివాస్, ఎఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మార్కెట్లోని సమస్యలు పరిష్కరించాలి

### -మున్సిపల్ కమిషనర్ కు వ్యాపారస్తుల వినతి

మందమర్రి నవంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు మార్కెట్ వ్యాపారస్థులు మున్సిపల్ కమిషనర్ కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా వ్యాపారి మాయ రమేష్ మాట్లాడారు.మార్కెట్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్లను అందుబాటు లోకి తీసుకురావాలని, రాజా చికెన్ సెంటర్ వద్ద ఉన్న కల్వర్ట్ శిథిలావస్థకు చేరుకుందని నూతన కల్వర్టు నిర్మించి సిసి రోడ్డు నిర్మించాలని కోరారు. యూనియన్ బ్యాంక్ లైన్ లో వేసిన సీసీ రోడ్డు నాణ్యత నియమాలు పాటించడం లేదని రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయని వెంటనే నాణ్యతతో కూడిన రోడ్డును నిర్మించి రోడ్డు కిరువైపులా డ్రైనేజీలు నిర్మించి నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ వెనుక నుండి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీలు నిర్మించాలని,మార్కెట్ ప్రాంతంలోని ప్రధాన కూడలిలో మిషన్ భగీరథ పైపు లైన్ వేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. వెంటనే మార్కెట్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు చేపట్టాలని లేకుంటే వ్యాపారస్థుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపారస్తులు పిట్టల సుధాకర్, మర్రి ఐలయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన అక్షర

మందమర్రి నవంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి



పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాసు అక్షర రాష్ట్రస్థాయి బాలికల విభాగం సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిందని పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలవడంలో కీలక పాత్ర పోషించిన అక్షరను ప్రత్యేకంగా అభినందించారు.ఈనెల 2 నుండి 4వ తేదీ వరకు ఆసిఫాబాద్ లోని గిరిజన సంక్షేమ ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని జిల్లా జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించి పాఠశాలకు, పట్టణానికి పేరు తీసుకువచ్చారని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో క్రీడా మెలకువలు పాటిస్తూ జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పిడి విశాల, పిఈటి స్వరూప, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది అభినందించారు.పాన్నారంలో హర్షాతిరేకాలు గ్రామానికి చెందిన మాసు సావిత్రి - సంతోష్ కుమార్ ల కుమార్తె అక్షర చదువులో రాణిస్తూ మరో వైపు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి బాలికల విభాగం సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించడంతో గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకు వచ్చిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## ధనలక్ష్మి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్

## ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామలో నూతన ధనలక్ష్మి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రైతులకు న్యాయమైన సరైన విత్తనాలు రైతులకు సకాలంలో అందుబాటులో ఉంటాయని అన్నారు. షాపు యజమానికి కొంతం నవీన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల విత్తనాలు మందులు సరఫరా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయతి రమేష్ గౌడ్, బద్దం పాండు రెడ్డి,జెక్కిడి రాంరెడ్డి, పిఎసి డైరెక్టర్ కృష్ణ,బోరం నర్సిరెడ్డి,గుండెబోయిన రూపమా,మల్లేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవకుల వల్ల సమాజానికి చాలా మేలు

విశాఖపట్నం వార్త మిర్రర్ సమాజంలో వివిధ రంగాల్లో పలు సేవలు చేస్తున్న సేవారంగ ప్రముఖుల వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతోందని సినిమా హీరో కంచెర్ల ఉపేంద్ర తెలిపారు. ముందడుగు-9 న్యూస్ ఆధ్వర్యంలో నగరంలో వివిధ రంగాల్లో పలు సేవలు చేస్తున్న సేవారంగ నిపుణులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో పలు సేవలు చేస్తున్న వారి వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతోం దన్నారు. వారిని గుర్తించి గౌరవించు కోవడం మనందరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశాఖ ఈస్ట్ డివిజన్ పోలీసు ఎసిపి లక్ష్మణమూర్తి మాట్లాడుతూ సమాజంలో పలు రంగాల్లో వివిధ రకాల సేవలు చేస్తున్న వారి వల్ల చాలా మంది లబ్ధి పొందుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఓం శాంతి ఆధ్యాత్మిక సంస్థకు చెందిన బ్రహ్మ కుమారి రామేశ్వరి, ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శతాధిక సార్లు రక్త దానం చేసిన నిరంతర రక్త దాత వంకాయల జవహర్, జిల్లెళ్ళమూడి అమ్మ సేవా సమితి కార్యదర్శి మూడడ్ల ఉమా మహేశ్వరరావు, ది ఇండియన్ మహిళా



ఫౌండేషన్ అధ్యక్షురాలు జీవిఎల్ పద్మ, విఎన్ గరుడకృష్ణ, ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకుడు పాలపర్తి చిన్న, ఓం శాంతి రమ అక్కయ్య, మిమిక్రీ డోనాల్డ్ డక్ కళాకారుడు బొట్టా నాగేశ్వర రావు, బుర్ర శ్రీనివాసరావు, కాళి జానకిరామ్, జెఎంఆర్ నెహ్రూ, సినీ నటుడు రవితేజ, సినీ గాయకుడు మను తదితరులను ఘనంగా సన్మానించారు.

# మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04

మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదమని సిపిఐఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండవ మహా సభ స్థానిక తంగడిపల్లి రోడ్డు లో గల పిబి గార్డెన్స్ నందు అవ్వాలి రామేశ్వరి అధ్యక్షతన మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో అశాంతి అలజడి తుందని మతం వేరు అని రాజకీయం వేరని రాజ్యాంగం పేర్కొంటే దీనికి భిన్నంగా బిజెపి సర్కారు మతాన్ని రాజకీయాలను కలగా పులగం చేసింది ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిపై కేంద్రీకరించకుండా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి మాట్లాడుతున్నారు. మత రాజకీయాలను వ్యతిరేకించాలని ప్రజల్ని కోరారు గత 15లుగా బిజెపి పాలనలు నిరుద్యోగాన్ని పెంచింది మహిళలపై దాడులు తీవ్రతరం అయ్యాయి సామాన్యుల ఆదాయాన్ని కొల్లగొట్టే విధంగా ధరల పెరుగుదల ఉన్నది అనేక వాగ్దానాల చేసిన బిజెపి పరిపాలనలో వైఫల్యం చెందింది అని అన్నారు తదనంతరం చౌటుప్పల సిపిఎం పార్టీ



మున్సిపల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, బట్టుపల్లి అనురాధ,బూర్గు కృష్ణారెడ్డి,ఎండి పాషా, బండారు నరసింహ, గోశిక కరుణాకర్,గోపగోని లక్ష్మణ్,ఆకుల ధర్మయ్య, శ్రీనివాస్, అవ్వాలి రామేశ్వరి, మల్లేశం,యు రమేష్, కామిశెట్టి ప్రభాకర్, ఆర్టీవో పాషా, బొడ్డు అంజిరెడ్డి, ఎండి ఖయ్యూం, తదితరులు పాల్గొనడం జరిగింది..



## బీసీల హక్కుల సాధన

## కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి,

### బీసీ గర్జన విజయవంతం బీసీల విజయం

మిర్యాలగూడ నవంబర్ 4:-( వార్త మిర్రర్) బిసిల హక్కుల సాధన కొరకు జరిగే పోరాటం అంతం కాదు ఆరంభమని బిసి జెఎసి నేతలు తమ్మడబోయిన అర్జున్, మారం శ్రీనివాస్, కోల సైదులు, రాపోలు పరమేశ్, గుడిపాటి కోటయ్య, తిరుమలగిరి అశోక్ లు అన్నారు. స్థానిక జ్యోతి రావు ఫూలే భవన్ లో వారు మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం సాధించే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈనెల 6 నుండి జరుగనున్న సమగ్ర కుల గణనలో ప్రజలు తమ కులాన్ని నమోదు చేయించుకోవాలన్నారు. కుల గణనతో బీసీ ల భవిష్యత్ మారే అవకాశం ఉన్నదన్నారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ వలన మెరిట్ సాధించిన బీసీ లు నష్ట పోతున్నారన్నారు. బీసీ ల సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 3న జరిగిన బిసి గర్జననూ విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దాశరాజు జయరాజు, ఆవుల మహేష్, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, పున్న రాములు, చేగొండి మురళి యాదవ్, ఈశ్వరచారి, మహేశ్వరపు రవి, సూదిన బోయిన శ్రీనివాస్, తిరందాసు వేణు,సింగు రాంబాబు, నేతి సత్యనారాయణ, పోగుల సైదులు, గంగాధర్, గుంజ కొండల్, గాదగోని మహేష్, శివ ప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.

### 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో భక్తజన సందోహం



శంకర్‌పల్లి: నవంబర్ 04: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి కార్తీకమాసం మొదటి సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకుని, అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దర్శనానికే దాదాపు 2 గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో భజన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు

## అభినందనీయం..మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి.

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:-జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలో పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక కార్యక్రమాలు చేపట్టిన మా ట్రస్టు ఇకపై తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దత్తత తీసుకొని వాళ్ల చదువు చదివించే బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు లేని ఆడపిల్లల పెళ్లి చేసే బాధ్యతను ట్రస్టు తీసుకుంటున్నాను అన్నారు. దానికి తోడు ఆడపిల్ల వివాహానికి తులం బంగారం పెట్టే బాధ్యతను ట్రస్టు తీసుకుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి రజనీ సాయి చంద్ రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి ఎడ్మ సత్యం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి విజితా రెడ్డి మాజీ జెడ్పిటిసి వెల్దండ అనురాధ పత్య నాయక్ మాజీ జెడ్పిటిసి ఆమనగల్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## లెదర్ ఇండస్ట్రీ స్థలాన్ని కబ్జా కాకుండా సంరక్షించాలి

మందమర్రి, నవంబర్ 4 : వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో ఏర్పాటు చేసిన లెదర్ పరిశ్రమకు కేటాయించిన స్థలాన్ని కబ్జా కాకుండా సంరక్షించాలని అంబేద్కర్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి టంగపిండి రాజేష్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం సింగరేణి ఏరియా జిఎం,మండల తహశీల్దార్ లకు వేరువేరుగా వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లెదర్ పరిశ్రమకు సర్వేనెం 148/1 లో 25 ఎకరాల స్థలం చుట్టూ హద్దులు నిర్ణయించి లెదర్ ఇండస్ట్రీ స్థలాన్ని కాపాడాలని కోరారు.లెదర్ పరిశ్రమ కొంతవరకు నిర్మాణం కూడా జరిగిందని,పరిశ్రమ కొరకు ఎమ్మెల్యే సైతం 10లక్షలు మంజూరు చేస్తానని హామి ఇచ్చారని త్వరలోనే లేదర్ ఇండస్ట్రీ ప్రారంభం అవుతుందని తద్వార వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇండస్ట్రీ స్థలంలో ప్రాణవాయువును అందించే చెట్లను నరికి, అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించి,రోడ్డు వేసుకుంటున్న సింగరేణి సోలార్ కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ, లెదర్‌పార్క్ కమీటి అధ్యక్షుల కొలుగూరి విజయ్‌కుమార్,అంబేద్కర్ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పసుపునూటి రమేష్, జిల్లా ముఖ్య సలహాదారు తుంగపిండి రాము, జిల్లా కోఆర్డినేటర్ గోర్కాటి సురేష్, మండల అధ్యక్షులు జూల శ్రీనివాస్, పట్టణ కొలిపాక సాంబయ్య,మండల ప్రధాన కార్యదర్శి దుడపాక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## కులగణన సమావేశంలో

## పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

శంకర్‌పల్లి: నవంబర్ 04: (వార్త మిర్రర్): సచివాలయంలో సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఛాంబర్ లో కులగణన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పకడ్బందీగా కులగణన చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను

## ఆశీర్వదించిన పలు రాజకీయ పార్టీల నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04 చౌటుప్పల్ మున్సిపాలిటీ యాదవ సంఘం సీనియర్ నాయకులు గుణమోని వీరయ్య మనవరాలు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సుర్కంటి బాలకృష్ణారెడ్డి, తెదేపా నాయకులు చెవగోనిరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీనాయకులు మలిగే కృష్ణ, ఎర్ర సాని సతీష్ కుమార్,గాలయ్య, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.